తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
2 జూలై 2025
పేజీలు : 08




# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- పనులు చేసే బాధ్యత మీది.. నిధులు కేటాయించే బాధ్యత నాది
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

➤ మెయిన్‌లో..

# ప్రైవేట్ క్లినిక్‌లపై టీఎంసీ టీం రైడ్స్

- స్టెరాయిడ్స్ యాంటీబయోటిక్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్న టీఎంసీ టీం అధికారులు..
- డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం





# సంచార జీవనం వద్దు బడి ముద్దు

## యాచకుడి విధానం వద్దు పలక బలపం ముద్దు

- చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యాధికారి టి.మనోహర్

**రంగారెడ్డి జిల్లాప్రతినిధి/షాద్ నగర్/ (జనంసాక్షి)** ఇప్పటివరకు ఆ గుడిసెల్లో నివసిస్తున్న సంచార జాతుల పిల్లలను ఎవరూ పట్టించుకోలేదు వారి భవిష్యత్తు గురించి కనీసం ఆలోచన కూడా చేయలేదు ఆ గుడిసెల వైపు కన్నెత్తి కూడా చూడలేదు కానీ రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టీ.మనోహర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఓవైపు ప్రైవేటు పాఠశాలల నుండి ఇప్పటికే సుమారు 600 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఘటన మరువక ముందే సోమవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని సిండికేట్ కాలనీలో గుడిసెలలో నివాసం ఉంటున్న సంచార జాతుల పిల్లలను 25 మందిని గుర్తించి వారికి చదువుపై అవగాహన కల్పించి షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను గుడిసెల దగ్గరికి తీసుకెళ్లి అక్కడ విద్యపై అవగాహన కల్పించి అక్కడే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు దుస్తులు పంపిణీ చేసి అక్కడే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి రోజు బడికి పంపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు అక్కడి నుండి పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్వయంగా ఎమ్మెల్యే టాటాఏసీ వాహనంలో జర్నీ చేసి పిల్లల్ని తీసుకొచ్చి పాఠశాలలో పిల్లల పేర్లను నమోదు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని నేటి బాలలే రేపటి పౌరులని అది విద్యతోనే సాధ్యమవుతుందని తానను కూడా తన తల్లి చదువుకునేటప్పుడు కూలీనలీ చేసి కాయకష్టంతో చదివించిందని కష్టపడి ఎమ్మెల్యేను అయ్యానని అది చదువుతోని మాత్రమే సాధ్యమవుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.

తాను కూడా ఎమ్మెల్యేగా విద్య విద్యా విధానంపై పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఎక్కడ తన నుండి విద్యార్థులకు చదువు కోసం ఏదైనా చేయడానికి సిద్ధమన్నారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టీ. మనోహర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి కొంకల చెన్నయ్య దంగు శ్రీనివాస్ అగ్గనూరు బస్వం హాజిపల్లి దర్శన్ సీతారాం లింగారెడ్డి గూడా అశోక్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే.భాగ్యమ్మ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బిజిలి సత్యం శ్రీధర్ రెడ్డి వెంకటయ్య నర్సింలు గౌడ్ సురేష్ లక్ష్మీదేవమ్మ రజిత తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారికి వెండి కవచం, వెండి కిరీటం

**హైదరాబాద్, జూలై 01 (జనంసాక్షి) :** ప్రముఖ సంఘ సేవకులు అరవింద్ కుమార్ గౌడ్ (గౌరవ సలహాదారులు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ, తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు) అమ్మవారికి వెండి కవచము, వెండి కిరీటము అభయాస్తాలు నటరాజ్ నగర్ లోని శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి సుమారు 2 .1/2 కిలోల వెండిని కమిటీ సభ్యుల సమక్షంలో ఇవ్వడమైనది. వీటిని వీలైనంత తొందరలో అమ్మవారికి ఆభరణాలు చేయించడం జరుగుతుంది. వెండిని ఇచ్చినటువంటి దాతకు ఆలయ కమిటీ అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి డి. గోపాల్, సలహాదారులు చంద్రశేఖర్, వేణు ముదిరాజ్, వేణు కుమార్ గౌడ్, కట్ట నర్సింగ్ రావు, నిరంజన్ బాబు, నందకిషోర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, అంజయ్య, రమేష్, జయరాం, రాకేష్, ఫోటోగ్రాఫర్ రాజు, కుమారస్వామి, పాపయ్య, రాంకుమార్ పాల్గొని వారిని శాలువతో సన్మానించారు.

# ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ తాహసిల్దార్

**రూ.10 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున, అటెండర్**



మెయిన్‌లో..

# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**ఉప్పల్ జూలై 01 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజక వర్గంలోని చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు అయ్యారు. చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల కు నగదు పారితోషకంతో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అంద జేస్తున్నా అని అన్నారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్‌ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్
- 9వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి..



**షాబాద్, జులై 01(జనంసాక్షి):** కార్మికుల హక్కులను కలరాస్తున్న ప్రభుత్వాల నిర్ణయాలకు వ్యతిరేకంగా నిర్వహించబోయే సమ్మెను విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శతాబ్ది కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి వాటి అమలు కు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (సి), ఆర్టికల్ 21,24,39(డి) కి విరుద్ధమైన వని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ,29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోని తేవాలని, వారి కనీస వేతనం 26వేల రూపాయలుగా నిర్ణయించాలని అన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చేవెళ్లలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను మండల పరిధిలోని ఆశ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి దేశానికే ఆదర్శంగా తయారు చెయ్యాలి

- తెలంగాణ రాష్ట్ర క్రీడాల మంత్రి వాకిటి శ్రీహరి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో నూతన క్రీడాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు..క్రీడాకారుల్ని సైనికులుగా తీర్చి దిద్దే భాధ్యత అందరి పైన ఉందన్నారు.పిల్లలకు మంచి ఆహారం అందించి మంచి ఫిట్నెస్ గా తయారు చేయ్యాలని అయన కోరారు. వచ్చే ఆరు నెలల్లో తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలను అద్భుతంగా తయారు చేస్తానని ఆయన అన్నారు. వంటశాలను సందర్శించి పరి శుభ్రత పాటించకపోవడం నిర్లక్ష్యమని మంత్రి మండిపడ్డారు.క్రీడాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దే ఉద్దేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు.అనంతరం స్పోర్ట్స్ అకాడమీలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి మమతా, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, ఆర్‌టీఏ మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి పాఠశాల యాజమాన్యం, పాల్గొన్నారు.

## నిమ్స్ ఫ్యాకల్టీ సభ్యుల కోసం ప్రత్యేక టీకా డ్రైవ్



**ఖైరతాబాద్, జూలై 01 (జనంసాక్షి) :** నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో జనరల్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే, వాక్సినేషన్ క్లినిక్ ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం ఫ్యాకల్టీ సభ్యుల కోసం ప్రత్యేక టీకా డ్రైవ్ ను జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా. సుబ్బలక్ష్మి గారి నేతృత్వంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భానికి సింప్లిఫైడ్ వాక్సినేషన్ ప్రోటో కాల్ ను నిమ్స్ డైరెక్టర్ నగరి భీరప్ప అధికారికంగా ప్రారంభించారు. వయో వృద్ధుల టీకాకరణకు ప్రోత్సాహం ఇచ్చేందుకు, మొదటి టీకా డోస్‌ను డైరెక్టర్ స్వయంగా తీసుకో వడం ద్వారా ఈ డ్రై వ్‌ను ప్రారంభించారు. ఈ ప్రోటోకాల్ ద్వారా టీకాల వినియోగాన్ని మరింత సులభతరం, సమర్థవం తమైనదిగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.లిజా రాజశేఖర్, సూపరింటెండెంట్ డా.ఎన్.సత్య నారాయణ, జనరల్ మెడిసిన్ విభాగా నికి చెందిన డా.వై.ఎస్.ఎన్.రాజు, డా.ఎం. నాగేశ్వర్ రావు, డా.నవల్ చంద్ర, అలాగే ఇతర ప్రముఖ వైద్యులు డా.శాంతి వీర్ ఉప్పిన్, డా.సాయిబాబా, డా. శ్రీభూషణ్ రాజు, డా.ఉషా రాణిలు పాల్గొని టీకాలు తీసుకున్నారు.

## టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్ అరెస్టు



**ఓయూ జులై 01 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెల కొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ మాసబ్ ట్యాంక్ ఉన్నత విద్యా మండలి వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకముందే హాస్టల్లో దూరి మరి పోలీసులు టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్‌ని మంగళవారం అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో విద్యారంగా సమస్యలు పరిష్కారమైతాయని అనుకుంటే నేటికీ విద ద్రాక్ష లాగే మారుతుందని అన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చు కున్నారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షున్ని కలిసిన మండల నాయకులు



**శామీర్ పేట (జనంసాక్షి):** రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు ను బిజెపి మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు రాంచందర్ రావును కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశం పవన్ గౌడ్, శివ,వర ప్రసాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 1(జనంసాక్షి):** అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే పేదలకు ప క్కా ఇల్లు మంజూరు అయ్యాయి. ఒక్కో ఇంటికి ఐదు లక్ష లు చెల్లించ నున్నట్లు చెప్పారు.

## మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



**కూకట్ పల్లి, జులై 01(జనంసాక్షి):** జాతీయ 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్పేట్‌లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరించుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక స్పృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిం చేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పిం చడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్



**శేరిలింగంపల్లి, జూలై 01 (జనంసాక్షి) :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు బైకు దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘ టన మంగళవారం చోటుచేసుకుంది. మియాపూర్ సిఐ క్రాంతి కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం... గత నెల 28వ తేదీన మధ్యాహ్నం సమయంలో జి. చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఏపి 39హెచ్ జెడ్ 4419 నెంబర్ గల తన రాయల్ ఎన్ఫీల్డ్ బైకును జూన్ 22వ తేదీన తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గోకుల్ ఫ్లాట్స్ లోని తన ఇంటి ముందు పార్కు చేసి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పారిపోయారని మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులు సవాల్‌గా తీసుకున్న మియాపూర్ పోలీసులు కేసు పూర్వాపరాలను పరిశీలించి ఈ తరహా దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించి దానికి ఆధునిక సాంకేతికతను జోడించి విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మొదటి నిందితుడు శశికిరణ్, రెండవ నిందితుడు యశ్వంత్ ను అదుపులోకి తీసుకొని విచారించగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను, కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంటి -15 బైకులను దొంగిలించినట్లు నేరాలను అంగీకరించడం జరిగిందన్నారు. ఈ మేరకు ని రిమాండ్ తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నామని మియాపూర్ సిఐ తెలిపారు.



కాప్రా (జనంసాక్షి) : బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో చల్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని అమ్మవారికి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయం

- ముగ్గురు బీసీ ఎంపీలు సీనియర్ నేతలు ఉన్న అవకాశం ఇవ్వలేదు
- రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటలకు ఇచ్చుంటే బిజెపి బలపడేది
- బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు నామినేషన్ కు అనుమతించకపోవడం దుర్మార్గం
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు జులై 1(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కాకుండా ఇతరులకు కేటాయించడం బీసీలను విస్మరించడమే కాకుండా తీవ్ర అన్యాయం చేశారని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముగ్గురు బీసీ ఎంపీలకు బీసీ ఎమ్మెల్యేకు అనేకమంది బీసీ సీనియర్ నేతలకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అవకాశం కల్పించలేదని రాజ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో బీసీల ముఖ్యమంత్రిని చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కనీసం శాసనస భపక్ష నేతగా కూడా బీసీలకు అవకాశం ఇవ్వలేదు. ఇప్పుడు ఒక బీసీ నాయకుని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తారని అనుకున్న చివరి క్షణంలో బీసీలకు మొండి చేయి చూపిందని అన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడేదని అన్నారు. బిసి ఎమ్మెల్యే రాజాసింగ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నామినేషన్‌కు అనుమతించకపోవడం దుర్మార్గమైన చర్య అని రాజ్ కుమార్ అన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కార్పొరేటర్

**కాప్రా, జూలై 1 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి చేయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్, మంగాపురం, తిరుమలనగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలలో ఒక కోటి పదిహేను లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కి అవసరమైన సహకారం అందిస్తూ, నిత్యం మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే ,



కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి,కాలనీల పెద్దలు దుర్గారెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభు, శేషరాజు, సుదర్శన్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, జైపాల్ నాయుడు, ముత్యం వెంకన్న, దేవరకొండ ప్రసాద్, శ్రీను, శ్రీపతి, వీరభద్రరావు, దాస్, చక్రవర్తి, బేతి పాండు, రాఘవులు, సురేష్ బీఆర్ఎస్ నాయ కులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్ ముదిరాజ్, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, రామకృష్ణ, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, అమర్నాథరెడ్డి, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో ప్రయోజనాలు ఎన్నో

- బిస్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ మండల కోఆర్డినేటర్ రాములు




**షాబాద్, జులై 01(జనంసాక్షి):** పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడమే చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లక్ష్యం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రాములు మాట్లాడుతూ ...చేవెళ్ల డివిజన్లోని అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాటిని పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛందంగా స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమాన్ని ప్రారంభించారని కొనియాడారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠశాలలో మంచి వాతావరణం, పరిశుభ్రత ఏర్పడిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంజీవ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయురాలు అంతిరెడ్డి, గ్రామస్తులు రామస్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

# చిట్టెపు మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

- మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మోమిన్ పేట జూలై 01 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టపు మల్లారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు చిట్టపు మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, చిట్టపు మల్లారెడ్డి మృదు స్వభావి అని, అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనస్తత్వం ఉన్న వ్యక్తి అని, ఆయన నిన్ను నూరేళ్లు ఆయురారో గ్యాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కా పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు వెంకట్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ దేవ య్య, జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూకట్పల్లి రాందేవరావ్ హాస్పిటల్ వైద్యుల సేవలకు

# డాక్టర్స్ డే సందర్భంగా అభినందనలు

- సమాజానికి సేవ చేయడం లో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందుంటుంది.
- తల్లి దంౖడులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు



**కూకట్ పల్లి, జులై 01(జనంసాక్షి):** కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్‌లో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యుల పట్ల గౌరవం వ్యక్తం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా కుకుడుపల్లి ప్రాంతంలోని రాందేవ్ రా హాస్పిటల్ వైద్యుల సేవలను గుర్తు చేసుకోవడం చాలా సముచితం ఈ ప్రాంతానికి నమ్మదగిన ఆరోగ్య కేంద్రంగా నిలిచిన ఈ హాస్పిటల్ ఎంతోమంది పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ సేవ దృక్పథానికి ప్రతిరూపం గా నిలుస్తుంది. సహనుభూతితో కూడిన వైద్యం ఈ హాస్పిటల్లో నీ వైద్యులు కేవలం చికిత్స మాత్రమే కాదు రోగులకు మానసికంగా సంభాషిస్తూ ఆశ జనకమైన వైద్యం అందించడం ప్రత్యేకత. ముఖ్యంగా ఆర్థోపెడిక్ కార్డియాలజీ మల్టీ స్పెషాలిటీ డిపార్ట్మెంట్లోని పనిచేస్తున్న వైద్యులు అనేక కంప్లికేటెడ్ కేసులో విజయంలోకి చేర్చారు. మల్టీ స్పెషాలిటీ వైద్యులు మాట్లాడుతూ.. వైద్యం అనేది ఉద్యోగం కాదు అది ఒక సమాజానికి చేసే సేవ రోగి ఆరోగ్యంగా ఇంటికి వెళితే అది డాక్టర్కు నిజమైన అని పేర్కొన్నారు.

**సమర్థ వైద్య బృందం - సమయపాలనకు ఆదర్శం**

ఈ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు విధి నిర్వహణలో సదుపాయం సమయపాలన నిరంతర వైద్యంకు ప్రాధాన్యమిస్తూ తరచు మెడికల్ కాన్ఫరెన్స్ లో పాల్గొంటూ ఉన్నారు కొత్త టెక్నాలజీలను అభ్యసించి మరింత మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తున్నారు. వైద్యుల శ్రేయస్సు ప్రజల ఆరోగ్య భద్రతకు మూలం ప్రతిరోజు వేలాదిమంది ఆసుపత్రి గేటు దాటి ఆశతో వచ్చే రోగులకు వారి కుటుంబ సభ్యులకు రాందేవరావు హాస్పిటల్ లోని వైద్యులు నిత్యం ఆశ చూపుతున్నారు. వారి సేవలపై సమాజం గర్వపడేలా ఉందని స్థానికులు అంటున్నారు. ప్రతి సంవత్సరం జూలై 1న భారత్లో నేషనల్ డాక్టర్స్ డే జరుపుకుంటారు మహానుభావుడు డాక్టర్ బీదాం చంద్ర రాయ్ జయంతి గుర్తుగా చేసుకుంటారు. ఆయన బెంగాల్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించారు ఆయన వైద్య సేవలకు పద్మభూషణ్ లాంటి గౌరవాలు లభించాయి. అని రాందేవ్ రావ్ హాస్పిటల్స్ సీఈవో యోబు కొనియాడారు. వైద్యులు తమ ప్రాణం పోతుందని తెలిసి కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగుల కొరకు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి వైద్యం చేస్తారు. అందుకే వైద్యణ్ణి వైద్యో నారాయనో హరి అంటారు. వైద్యం ఒక వృత్తి గా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహోన్నత శక్తి గా వైధ్యాన్ని అభివర్ణిస్తుంటారు ఇలాంటి 115 మంది డాక్టర్లు రాందేవ్రావు ఆసుపత్రి నందు పనిచేయుచున్న వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శభాకాంక్షలు. ఈ 2025 సంవత్సరం నినాదం అనే నినాదం తో వైదలందర్నీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణ గా ప్రముఖ రేఖి తెరేపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి



కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమం లో రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ ని, ప్రముఖ స్త్రీ నిపుణురాలు చేయదేవి, ఇతర వైద్యులను సత్కరించడం జరిగింది. అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంంబం తో పాటు సమాజం, సమాజంతో పాటు ఊరు, ఊరుతో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత సూర్యారాజు పాల్గొన్నారు. ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర, తదితరులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం.. పాశమైలారం విషాదం

- హెచ్‌ఆర్సీలో జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు, న్యాయవాది దుంౖద కుమారస్వామి ఫిర్యాదు
- సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంను 24 గంటల్లో అరెస్ట్ చేయాలి
- ఇండిపెండెంట్ కమిటీ వేసి, రాష్ట్రంలోని కెమికల్ ఫ్యాక్టరీల నాణ్యతపై రిపోర్ట్ ఇవ్వాలి
- సీఎం వెంటనే స్పందించి పరిహారం ప్రకటించడం అభినందనీయం : దుంౖద



**హైదరాబాద్ జులై 01(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో సోమవారం ఉదయం 9:18 గంటలకు సంభవించిన భారీ పేలుడు ఒక కన్నీటి ఘట్టానికి వేదికైంది. ఈ ఘోర విపత్తులో 20 మంది కార్మికులు సజీవ దహనమై కన్నుమూశారు. 34 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 25 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఈ పేలు డుధాటికి మూడంతస్తుల భవనం కుప్పకూలి, నరమాంసాలతో నిండిపోయి ంది. వంద మీటర్ల ఎత్తుకు ఎగిసిన మంటలు, రెండు కిలోమీటర్ల దూరంలో వినిపించిన విధ్వంసక శబ్దం వందల కుటుంబాలను కన్నీటిలో ముంచెత్తాయి. మైక్రో క్రిస్టల్ సెల్యులోజ్ తయారీకి ఉపయోగించే రసాయనాల వల్ల రియాక్టర్ లేదా ఎయిర్ డ్రయ్యర్ పేలినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో కంపెనీ యాజమాన్యం బాధితులకు అండగా ఉండాల్సిన సమయంలో పరారీలో ఉండటం బాధా కరం. ఈ నిర్లక్ష్యం కేవలం అలసత్వం కాదు, కార్మికుల జీవించే హక్కును కాలరాయడమే అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, దుంౖద కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్థిక సహాయం ప్రకటించడం అభినందనీయం అన్నారు. ఈ ఘటనకు కారణమైన నిర్లక్ష్యం చూపిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, డిస్మిస్ చేయాలి. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.మృతుల కుటుంబా లకు కోటి రూపాయల వెంటనే చెల్లించాలి. గాయపడిన కార్మికులకు ఉచితంగా అత్యుత్తమ వైద్య సహాయం అందించాలి. నిర్లక్ష్యానికి కారణమైన కంపెనీ యాజ మాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన 24 గంటల్లో అరెస్ట్ చేయాలి.ఈ ఘటనపై సమగ్ర మైన దర్యాప్తు కోసం స్వతంత్ర కమిటీని నియమించాలి. ఈ ఘోరం కార్మికుల జీవన హక్కును హరించడమే కాక, రసాయన పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల పట్ల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసింది. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ దళ్ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో బాబా యాదవ్ వేణు యాదవ్, ప్రముఖ ఐటీ ని ప్రోడక్ట్ కేశవరెడ్డి, వెంకటేష్ మధు లక్ష్మణ్ పాల్గొన్నారు.

### బిజెపి గురించి పార్టీ అధ్యక్షుడు

# గురించి మాట్లాడే అర్హత లేదు

- బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం



**తాండూరు జులై 1(జనంసాక్షి):** బీసీల పేరు చెప్పుకొని పూటకు ఒక పార్టీతో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువ కప్పుకుని బీసీ కండువా పక్కకు పెట్టి పార్టీ కండువాలను మార్చే వ్యక్తి బిజెపి పార్టీ గురించి బిజెపి పార్టీ అధ్యక్షుడు గురించి మాట్లాడే అర్హత లేదని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం విమ ర్శించారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్‌తో పాటు వికారాబాద్ జిల్లా ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. బీసీ ముఖ్యమంత్రిగా బిజెపి పార్టీ తెలం గాణ రాష్ట్రంలో ప్రకటించింది. దానికి సవాల్ విసరడం జరిగింద న్నారు. ఇప్పటికీ బీజేపీ పార్టీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి అని చెప్పిన స్పందించకు ండా తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు బీసీలు నిలబడితే ఏమాత్రం సపోర్ట్ చేయకుండా బీసీలను అవమాని ంచినటు వంటి వారు కూడా బిజెపి పార్టీని బిజెపి అధ్యక్షుని గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తస్మాత్ జాగ్రత్త ఖబర్దార్ బిజెపి పార్టీ గురించి బిజెపి అధ్యక్షుడు ఎన్నికల గురించి మా ట్లాడే అర్హత లేని వ్యక్తుల గురించి ఎక్కువ ఆలోచించే అవసరం లేదన్నారు.

# ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- జేబీఆర్ ఆర్కిటక్చర్ కళాశాల చైర్మన్ గాయత్రి



**మొయినాబాద్ జులై 1(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు న్న విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత విద్యకు వెళ్లాలని జేబీఆర్ ఆర్కిటక్చర్ కళాశాల చైర్మన్ గాయత్రి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పె న్నులు, స్టేషనరీ సామాగ్రీ విద్యార్థులకు ఆమె కళాశాల తరవున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమవంతు సహాయంగా స్టేషనరీ సామాగ్రీ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సహకారాన్ని పుర్తిగా వినియోగించుకోని చదవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉపాధ్యాయులు ఉండడంతో పాటు మంచి విజ్ఞానాన్ని నెర్పిస్తారన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్, నోటు పుస్తకాలు అన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి ఠాగూర్, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బ్లడ్ క్యాన్సర్ బాధితుడికి లయన్స్ క్లబ్

# హోప్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

శేరిలింగంపల్లి, జులై 01 (జనంసాక్షి) : బ్లడ్ క్యాన్సర్ వ్యాధి సంక్రమించడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న మియాపూర్ ప్రాంతానికి చెందిన అక్షయ్ తేజ్ కు చందానగర్ హుడా కాలనీ పరిధిలోని హోప్ ఫౌండేషన్ మంగళవారం సహృదయంతో దాతృత్వం ప్రకటించింది. ఈ మేరకు గత కొంతకాలంగా అక్షయ్ తేజ్ బ్లడ్ క్యాన్సర్ బారిన పడి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తెలుసుకొని బాధితుడిని హోప్ ఫౌండేషన్ కార్యాలయానికి పిలిపించి లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్ కుమార్ కలిసి 50 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడికి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని, జీవితమంటేనే యుద్ధం అని, ఇదొక నిరంతర పోరాటంగా భావిస్తూ ముందుకు సాగాలని సూచించారు. తమ లయన్స్ క్లబ్ ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి, ఆపన్నులకు ఇప్పటికే అనేక హితోదిక సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. నిరుపేదలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపడతామని, లయన్స్ క్లబ్ అంటేనే సేవా కార్యక్రమాలకు చిరునామా అని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, గాలి కృష్ణ, మారం వెంకట్, కాశీనాథ్, నాగరాజు, శాంతిభూషణ్ రెడ్డి, ప్రసాద్, విష్ణుమూర్తి రవీందర్ పాల్గొన్నారు.



## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం



**రాజేంద్రనగర్, జూలై1 (జనంసాక్షి):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రాంచందర్ రావు నూతన పదవి బాధ్యతలు స్వీకరణ స్వీకరించడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ బిజెపి నాయకులతో కలిసి నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్ , బీజేవై ఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, ఎలాగని నగేష్ గౌడ్ ,కనకమామిడి కిట్టు , కమల్ ఆనంద్, ప్రవణ్ పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియలో బాగస్వాములవ్వండి

- తాహసిల్దార్ బి.విజయ్ కుమార్




**కొడంగల్ , జూలై 01(జనంసాక్షి):** ఓటరు జాబితా సవరణ ఇతర అంశాలపై మంగళవారం కొడంగల్ తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయ్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటరు జాబితా సవరణతో పాటు కొత్తగా 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా అవగాహన కల్పించాలని ప్రతినిధులను కోరారు. అలాగే బిఎల్ఓ లను నియమించుకోని ఓటర్ జాబితాలో చేర్పించేందుకు తమవంతు కృషి చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తహశీల్దార్ సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణానికి ఎకరా స్థలం కేటాయింపు

- మేక వనం పల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి



**మోమిన్ పేట జూలై 01 (జనంసాక్షి):** మేక వనం పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో గోదాం నిర్మాణానికి ఒక కోటి 56 లక్షల నిధులను నాబార్డ్ ద్వారా నిధులు మంజూరయ్యాయని, గోదాం నిర్మాణానికి స్థల సేకరణ, త్వరలో పనులు ప్రారంభిస్తామని మేక వనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మేక వనం పల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి మీడి యాతో మాట్లాడుతూ, పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలను అందిస్తున్నామని అన్నారు. మేక వనం పల్లి పిఏసిఎస్ ద్వారా దీర్ఘ కాలిక రుణాలు 8 కోట్ల 58 లక్షలను అందించామని, స్వల్ప కాలిక రుణాలు 12 కోట్ల 22 లక్షల వరకు రైతులకు అందజేశామని అన్నారు. మేక వనం పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా, 20 20, డిఏపి అందుబాటులో ఉందని, రైతులు ఈ సదవకాశాన్ని ఉప యోగించుకోవాలని అన్నారు. సహకార సంఘం సభ్యుల అదునాత కరమైన గోదాం ను నిర్మించి రైతులకు ఉపయోగపడే విధంగా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.

## డాక్టర్లు దేవునితో సమానం

– ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజు

**కొడంగల్, జూలై 01(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ముందుగా డాక్టర్ బిపిన్ చంద్ర రాయ్ కి పూలమాలవేసి ఘనంగా డాక్టర్స్ డే వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బిపిన్ చంద్ర రాయ్ గారి జయంతి పురస్కరించుకొని. డాక్టర్స్ డే నిర్వహిస్తారని డాక్టర్ వృత్తి ఎంతో కీలకమైనదని ఎలాంటి రోగాలు ఉన్నా వైద్యులు ఎంతో సేవలందిస్తారని డాక్టర్లని దేవునితో సమానంగా భావిస్తామనిఏ వ్యాధి అయినా డాక్టర్లు వైద్యంతో ప్రాణాలు రక్షిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి.వెంకటయ్య. ప్రిన్సిపాల్ నరేష్ రాజా, వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రాణదాతలు

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి
- డాక్టర్స్ డే సందర్భంగా సిగ్మా హాస్పిటల్ వైద్యులను సన్మానం

**హైదరాబాద్, జూలై 1 (జనంసాక్షి):** వైద్యులు ప్రాణదాతలు అందుకే వైద్యవ నారాయణ హరి అని పెద్దలు పిలుస్తారని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. మాదాపూర్ లోని ఒక ప్రైవేటు హోటల్లో డాక్టర్స్ డే ని అంగరంగ వైభవంగా సిగ్మా హాస్పిటల్ మరియు బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ప్రతిష్టాత్మక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, ప్రభుత్వ వైద్యులు, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ విశ్వనాథ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడు తూ,



"జూలై 1 డాక్టర్స్ డే వైద్యుల నిస్వార్థ సేవలను గౌరవించే రోజు. 'వైద్యో నారాయణో హరి' అని పెద్దలు వైద్యులను భగవంతుడితో పోల్చారు. భగవంతుడు జీవం ఇస్తే, ఆ జీవాన్ని కాపాడే బాధ్యత వైద్యులది. పురాణాల్లో ధన్వంతరి నుంచి నేటి వరకు వైద్య వృత్తి మానవత్వం, త్యాగం, సేవాభావంతో కొనసాగుతోంది. వైద్యుల హృదయంలో జాలి, దయ, సహనం, ఓపిక నిండి ఉన్నాయి. తమ సంతోషాలను పక్కనపెట్టి, రాత్రిపగలు సేవ చేసే వారు వైద్యులు."ఆయన మరింత మాట్లాడుతూ, "కరోనా వైరస్‌ను ఎదిరించి, ప్రాణాలను లెక్కచేయ కుండా పోరాడి లక్షల మంది ప్రాణాలను కాపాడిన ఫ్రంట్‌లై



న్ వారియర్స్ వైద్యులు. కాలానుగుణంగా వ్యాధులు, వైరస్‌లు మారినా, వైద్యులు సమాజానికి మూల స్తంభాలుగా నిలుస్తున్నారు. విపత్కర పరిస్థి తుల్లో సమాజ ఆరోగ్యాన్ని కాపాడే రక్షక భటులు వారు. వైద్యుల సేవలు వెలకట్టలేనివి, వారి త్యాగం కోట్ల మనసుల్లో చెక్కుచెదరని ముద్ర వేసింది. వారి జీవితం సమాజానికి ప్రేరణ, స్ఫూర్తి." డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడుతూ, విద్య, వైద్య రంగాల్లో ప్రజల తరఫున నిలిచే నాయకులు రావడం సంతోషకరం," అని అన్నారు.


డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, "సిగ్మా హాస్పిటల్ ప్రతి సంవత్సరం డాక్టర్స్ డేని ఘనంగా నిర్వహిస్తుంది. అందరికీ అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించడం మా లక్ష్యం," అని పేర్కొన్నారు. కుమారస్వామి వైద్యుల సేవలను గౌరవిస్తూ పూలమాలతో శాలువాలతో సన్మానం చేసి సంబంధించిన జరిగింది. సమాజంలో పాత్రను గుర్తు చేసేందుకు ఒక మైలురా యిగా నిలిచింది.

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్

- జూలై 31 వరకు అడ్మిషన్లకు అవకాశం
- మోమిన్ పెట్ ప్రభుత్వ కళాశాలలో 80% ఉత్తీర్ణత
- మోమిన్ పెట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డి బుచ్చిరెడ్డి

**మోమిన్ పేట జూలై 01 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ప్రవేట్ కళాశాలలకు దీటుగా నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందిస్తున్నామని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌డి బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ ది బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలను ప్రతిఒక్క రూ వినియోగించుకోవాలని అన్నారు. మోమిన్ పెట్ జూనియర్ కళాశాలలో బైపిసి, తీసి కోర్సులు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్



కళాశాలలో మొదటి సంవత్సరంలో 90 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 51 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. విద్యా ర్థులు చదువుకునేందుకు సౌకర్యవంతంగా, విలాసవం తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉందని, మోమిన్ పెట్ మండల ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశా న్ని వినియోగించుకోవాలని అన్నారు. మోమిన్ పెట్ ప్రభు త్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 60% ఉత్తీర్ణత, రెండవ సంవత్సరంలో 78% ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తు న్నామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆవరణలో

## మొక్కలు నాటిన వర్త్య బాబు నాయక్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్ పల్లి ఎంఈఓ సయ్యద్ అక్బర్



**శంకర్ పల్లి జూలై 01(జనంసాక్షి):** శంకర్ పల్లి మండలం మోకిలా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం తన జన్మదిన సందర్భంగా యువజన నాయకులు వర్త్య బాబు నాయక్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శంకర్ పల్లి మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. జన్మదిన సందర్భం గా వర్త్య బాబు నాయక్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని వచ్చిన ఆలో చనను అభినందిం చారు. పర్యావరణం కాపాడడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపుని చ్చారు. నాటిన మొక్కలను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పుట్టిన రోజు సందర్భంగా వర్త్య బాబు నాయక్ విద్యార్థు లకు మిఠాయిలు పంచిపెట్టారు. మోకిలా తండా యువజన సంఘం సభ్యులు ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల

## మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**శామీర్ పేట్ (జనంసాక్షి):** యాడరం గ్రామానికి చెందిన తురాయి వీర స్వామి గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫౌండ్ 45000 రూపాయల చెక్‌ని మాజీ మంత్రి మల్లా రెడ్డి చెక్‌ని అయన నివాసంలో అందజే శారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు నర్సింహారెడ్డి,నాయకులు రాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి హనుమాన్ దాస్, తురాయి వెంకటేష్, పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహం సమీపంలో శుభ్రపరచండి

– మున్సిపల్ అధికారులకు వినతిపత్రం



**తాండూరు జులై 1(జనంసాక్షి):** ఈ నెల నాలుగున దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహ సమీపంలో ప్రాంతమంతా పరి శుభ్రంగా చేయాలని నియోజకవర్గ కురువ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మున్సిపల్ కమిష నర్‌కి యశోద నగర్ కాలనీ పార్కులో గల దొడ్డి కొమరయ్య విగ్రహము దగ్గర ఆ ప్రాంతమంతా శుభ్రత చేయించగలరని కోరారు. ఈ నెల 4వ తేదీ శుక్రవారం వర్ధంతి కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గ కురువ సంఘం ఆద్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఉపాధ్యక్షులు పూజారి పాండు, డివిజన్ ప్రధాని కార్యదర్శి ఇందూరు మల్లేశం, పెద్దే ముల్ మండల అధ్యక్షుడు గోపాల్, డివిజన్ సీనియర్ నాయకులు పల్లె వెంకటయ్య, సంఘం సభ్యులు కురువ శివరాజ్ పాల్గొన్నారు.

## పట్లోళ్ల కార్తిక్ రెడ్డి సమక్షంలో

## ఘనంగా బీఆర్ఎస్ నేతల జన్మదినం



**రాజేంద్రనగర్, జూలై1(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ భారాస అధ్య క్షుడు సీతారాం ధూళిపాళ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధన రాజ్‌ల యొక్క పుట్టిన రోజు వేడుకలు మణికొండ మున్సిపాలి టీలో ఘనంగా నిర్వహించారు. వీరి పుట్టినరోజు సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇం చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.